# సడిచేయని (అ)ముద్రితాక్షరాలు

## మంజు మనసు ముచ్చట్లు



# ఇదిగో ముచ్చట్ల క్రమం


| | | | |
|---|---|---|---|
| పాదాభివందనాలు | ...29 | నీకంటూ ఎవరూ మిగలని రోజు | ...54 |
| స్నేహం | ...30 | గొప్ప గుణం | ...55 |
| నువ్వే చెప్పు ఏంచేయాలో? | ...31 | నువ్వు నేను ఒకచోట | ...56 |
| భగవంతుడినే నిందిస్తున్నాను | ...32 | ఏం చేయను? | ...57 |
| వాస్తవాధీనరేఖలు | ...33 | రెప్పపాటు ఈ జీవితానికి.. | ...58 |
| మీరే ఆలోచించండి నేస్తం | ...34 | నాకు దిగులెందుకు చెప్పు... | ...59 |
| అంతిమప్రయాణం ఎలా ... | ...35 | ఓ కొత్త పరిచయం | ...60 |
| మనకు ఇష్టం వున్నా...లేక... | ...36 | చాలా చెప్పాలనే వుంది | ...61 |
| యుగాల వాస్తవంగా... | ...37 | నీ మౌనం నాతో .... | ...62 |
| సంద్రంలా నువ్వు | ...38 | ఇలానే ఉండిపోయాను.. | ...63 |
| వేసిన ముడులు ముళ్లుగా... | ...39 | నేనుగా మిగిలిపోవాలని.. | ...64 |
| నీ చెలిమికి సాక్ష్యంగా... | ...40 | నీ జ్ఞాపకాల గుర్తులను దాచుకుని | ...65 |
| ఓ వెన్నెల్లో ఆడపిల్లే | ...41 | నా బాధ్యతేం లేదు మరి | ...66 |
| ఎందరివో జీవితచరిత్రలు | ...42 | సినీ చిత్తరువులు | ...67 |
| మనని మనం తెలుసుకునే... | ...44 | ఇదేనా పల్లెల అభివృద్ధి... | ...68 |
| సంఘర్షణ | ...45 | ఎదురుచూస్తూ... | ...70 |
| ఇంతకీ ప్రేమంటే... | ...46 | నలుగురు మనుష్యులు.. | ...71 |
| ఇతడు ఎవరో మరి? | ...47 | మనమూ ఒకరం..అంతే! | ...72 |
| చిద్విలాసాలు చిందిస్తాడో.. | ...48 | మరి ఎవరు ఎప్పుడో.. | ...73 |
| నమ్మకమే పునాదిగా... | ...49 | మధ్యలో ఎప్పటికి... | ...74 |
| నాకో చిన్న అనుమానం | ...50 | క్షమాపణలు చెప్తోంది ఇలా.. | ...75 |
| నిన్నటి పోస్ట్‌కి ముక్తాయింపు | ...51 | దేవునికి శిక్ష వేయాలి..ఎలా? | ...76 |
| అక్షరాల అలుక | ...52 | అనుబంధాలకు వారధులు కండి | ...77 |
| అనుమాన భూతం | ...53 | మళ్ళీ మళ్ళీ రాని... | ...78 |

| | | | |
|---|---|---|---|
| ఈ తీర్పు ఎవరిది? | ...80 | నాకు అనిపించిన నిజాలు | ...108 |
| బావుండు అనిపిస్తోంది.. | ...81 | మనసున్న మగువ | ...109 |
| గమ్యానికి చిరునామా.. | ...82 | నేను నీకు తెలుసు..నువ్వు నాకు | ...111 |
| ఓ శిధిల శిలగానే మిగిలిపోవాలో | ...83 | ఆ ఆలోచనే.. | ...112 |
| ఇదే మన మనస్తత్వం కాదంటారా | ...84 | ఒంటరితనంలో ఏకాకి | ...113 |
| నాయకులతో పని లేకుండా | ...85 | బురద కూడా బావుంది | ...114 |
| మోసపోకండి...అమ్ముడు పోకండి | ...86 | మహిళలూ..మహరాణులూ.. | ...115 |
| అదే పదివేలు.. | ...87 | దేనికైనా కారణం | ...116 |
| ఈ రాజకీయాలు మనకి.. | ...88 | దాసోహమంటున్నంత వరకు | ...117 |
| మరచిపోగలిగితే..ఎంత... | ...89 | మారిపోయిన మన జీవితాలు | ...118 |
| ఈ జన్మకు ఏం కావాలి? | ...90 | చీమలు చెప్పిన సత్యం | ...119 |
| జీవితం బాగుంటుంది | ...91 | నిజానికి అబద్ధానికి మధ్యలో.. | ...120 |
| రేపటి జ్ఞాపకంగా... | ...92 | ఈ జాతిని ఏమంటారు? | ...121 |
| జీవితం అంటే తెలియని.. | ...93 | రేపటి రోజుల్లో... | ...122 |
| ఇలానే ఉండిపోతుందేమో... | ...94 | మన లెక్క.. | ...123 |
| పరాన్న జీవులు | ...95 | తెలియకుండా పోతోంది | ...124 |
| మన కర్మకి మనమే బాధ్యులం | ...96 | అమ్మకీ, అమ్మాయికీ తేడా.. | ...125 |
| ప్రయాణమా..పైకి పోవడమా? | ...97 | మంచితనం ఈ రోజుల్లో... | ...126 |
| మనకన్నా పెద్ద నియంత | ...98 | మనం ఎలా వుంటున్నాం | ...127 |
| మీ దృష్టిలో మనిషి విలువ | ...99 | డిలీట్ ఆప్షన్ వుంటే... | ...128 |
| స్నేహం అంటే... | ...100 | ఇప్పటి స్నేహాలు ఎన్నాళ్ళో | ...129 |
| ఆత్మీయతకు మారుపేరుగా | ...101 | దేవుడు-లంచం-మనిషి | ...130 |
| మనసులో మనం..మనలో.. | ...102 | జీవిత పుస్తకం | ...131 |
| ఇష్టమైన ఇష్టం | ...103 | దూరం చేయకండి | ...132 |
| విజయం వెనుక.... | ...104 | ప్రపంచంలో ఎక్కడ ఉన్నా | ...133 |
| ఏంటో ఈ పలుకుబళ్ళ ... | ...105 | మార్పు | ...134 |
| లోపం ఎక్కడ? | ...106 | నేను-అహం-దేవుడు | ...135 |
| సర్దుకుపోతున్నాం... | ...107 | ఎర్ర బస్సు ఎక్కొచ్చిన నేను.. | ...136 |

ముల్లులా గుచ్చే..మధురం ...138
సమస్య ...139
కొంతమంది వైద్యులు ...140
నువ్వు లేని నా ప్రపంచం ...141
ఎంత కష్టం..ఎంత నష్టం.. ...142
అమ్మానాన్నలు-పిల్లలు.. ...143
అపాత్రదానం ...144
కార్పొరేట్ స్కూల్లో పిల్లల.. ...145
ఓటమి అంటే భయం ఎందుకు ...146
సత్యం సమాధి చేస్తారా? ...147
సారీ ఆంటీ ...149
జీవితం- ఆట ...150
ఆత్మహత్యలు ఎందుకు? ...151
నాలో నేను ...152
ప్రేమ-పెళ్ళి ...154
ధనం మూలం మిదం జగత్ ...155
కలుషితమైంది పర్యావరణమా.. ...156
సమాధానం తెలియక.. ...157
ఇదేగా మన జీవితం నేస్తం ...158
ఈ ముద్రా రాక్షసాలను.. ...159
మాయమైన ఘడియలు ...160
నువ్వు అదే నిజమని చెప్పవూ ...161
ఏమిటో ఈ జీవితాలు.. ...162
స్నేహ సుగంధాలు ...163
నా మనసు నీకు తెలుపుతూ.. ...164
ఇదిగో నిన్నే... ...165
కాకిగోల ...166
చివరి ప్రేమలేఖ ...167
మానవ బంధాలు ...168
కొన్ని జీవితాలు ఇంతే.. ...169
నేను నియంతని ...170
నిత్య నూతనంగా ...171
నా ఎరుకలోకి రాని నీ ప్రేమ ...172
మీలో నింపుకోండి ...173
ఒంటరి బతుకే అవుతుంది ...174
అన్నీ బాగుంటాయి కదూ నేస్తం ...175

◆ ◆ ◆

# పాదాభివందనాలు...

తొలి గురువు అమ్మ...అమ్మతో మొదలై అ ఆ లు దిద్ది, 'ఇ' రాయడం రాక దెబ్బలు తిని తరువాత ఆచారి మాష్టారితో తెలుగు మొదలై విష్వక్సేనుడుతో కష్టాల కడలి దాటి కాస్త ముందుకు వెళ్ళి భగవద్గీత, హనుమాన్ చాలీసా, శివస్తోత్రాలు పింగళి మాష్టారు నేర్పించగా...నాగలక్ష్మిగారి వద్ద హింది అక్షరాలు దిద్ది, వేంకటేశ్వర సుప్రభాతంతో మరికాస్త మెరుగులు దిద్దుకుంటూ పెద్ద తెలుగు మాష్టారి సంస్కృత పాఠాలు వల్లె వేస్తూ శ్రీలత గారి పాటలు నేర్చుకుంటూ... ఆర్థిక శాస్త్రంలో అక్షరాభ్యాసం చేసి భూగోళ చరిత్రలు వల్లె వేస్తూ సామాజిక న్యాయాలు చదివేస్తూ, అప్పుడే కొత్తగా వచ్చిన ఆల్జీబ్రా ఎక్స్‌వైలతో ఆటలు మొదలు పెట్టించిన లెక్కల మాష్టారు, జీవ శాస్త్రంలో తన కన్నా బాగా బొమ్మలు వేస్తున్నా అని మళ్ళీ వేయించిన వసంతరావు గారు, మీసాలు మెలిపెట్టి అందరిని ఆటలాడించిన మీసాల మాష్టారు, మనిషి చిన్నగా ఉన్నా స్కూలు మొత్తాన్ని తన ఆహార్యంతో భయపెట్టి ఆంగ్లం నేర్పిస్తూ వ్యాకరణం బాగా నేర్పించిన ప్రధానోపాధ్యాయులు రత్నారావు గారు...ఇవి శ్రీ గద్దె వెంకట సత్యన్నారాయణ శిశువిద్యామందిరం అవనిగడ్డలో... తరువాత...

నాన్న చెప్పిన ఇంగ్లీషు డిగ్రీస్ ఆఫ్ కంపారిజన్...ఏమీ రాకుండానే అందరిని భయపెడుతూ బాగా కొట్టే అప్పారావు గారు, వెంకట్రావు గారు, చక్కగా తెలుగు చెప్పిన చిన్న తెలుగు మాష్టారు, హిందితో పాటుగా బోలెడు కబుర్లు చెప్పిన రత్న కుమారిగారు... లెక్కలు చాలా బాగా చెప్పిన లెక్కల మాష్టారు విశ్వేశ్వరరావు గారు, నాలో నాకే తెలియని మరో కోణాన్ని...నాయకత్వాన్ని గురించి వాళ్ళ పిల్లలకు చెప్పి నేనంటే బాగా ఇష్టపడిన సైన్స్ మాష్టారు... అల్లరి చేసినా భరించిన సోషల్ మాష్టారు, తెలుగులో ఒక్కసారి కూడా ప్రధమస్థానం వేయకుండా ఏది చేసినా ఎప్పుడూ నన్ను తిడుతూనే తెలుగును చక్కగా చెప్పిన పెద్ద తెలుగు మాష్టారు, ఇంగ్లీషు, ప్రపంచ పటాన్ని వివరించిన హెడ్‌మాష్టారు, ఇలా అందరి ఆసరాతో అతి సుందరంగా గడిచి పోయిన బాల్యం జొన్నవలస ప్రభుత్వ పాఠశాలలో...

మరో రెండేళ్ళు...కాలేజీ అయినా అల్లరి మామూలే అన్నట్లు మహారాజ మహిళా కళాశాలలో మరో అధ్యాయం అందరి ఆశీస్సులతో ఆడుతూ పాడుతూ ఐపోయింది.... అలానే ఇంజనీరింగ్ కూడా కర్ణాటకలో...ఇక జీవిత పాఠాలు నేర్పిన తొలిగురువు మా పెద్ద ఆడపడుచు...ఆమెతో మొదలై అది అలా ఎందరితోనో ఇప్పటికి నేర్చుకుంటూనే జీవితాన్ని గడిపేస్తున్నా... డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా ఆది అంతిమగురువు భగవంతుడైనా మధ్యలో వచ్చిన ఈ గురువులందరికీ నా పాదాభి వందనాలు...!!

# భగవంతుడినే నిందిస్తున్నాను...

దేవుడు చాలా స్వార్ధపరుడు. తొమ్మిది నెలలు అమ్మ కడుపులో ఉంటే అమ్మ కష్టం ఆడదాని విలువ తెలిసేది. ఉమ్మనీళ్ళు ఎలా ఉంటాయో ఏమిటో.. ఆ కష్టం ఏమిటో తెలిసేది. మా ఇంటి పక్కన ఈమధ్యన రోజూ వినబడుతున్న సుప్రభాతం– ఓ తొంభై ఏళ్ళు పైబడిన ముసలి ఆవిడని– కూతురు కాదనుకుంటా కూతురు ఐతే అంతఘోరంగా తిట్టదు కదా! చెప్పలేని తిట్లు...అవి వింటూ ఉంటే తిట్టే ఆవిడ మీద కోపం రావడం లేదు..ఆ పెద్దావిడని తీసుకువెళ్ళని దేవుడి మీద కోపం....దానికి చాలామంది చెప్పే మాట ఖర్మ సిద్ధాంతం. అది ఒక కారణం కావచ్చు కాని దైవానికి తొమ్మిది నెలల అమ్మ కడుపు కమ్మదనం తెలిస్తే ఏ అమ్మని ఇంతగా ఇబ్బంది పెట్టేవాడు కాదేమో. లేదా దేవుడు మగజాతి అని అహంకారమేమో. చాలా కొన్ని అవతారాలు మాత్రమే అన్ని అనుభవించిన పరిపూర్ణత్వాన్ని అందుకున్నాయి... అందరి మనసుల్లో ఇప్పటికీ చిరస్థాయిగా నిలబడిపోయాయి.

అన్ని తెలిసిన దివ్యత్వం మానవజాతికి ఈ నేను అన్న అహాన్ని ఎందుకు వరంగా ఇచ్చిందో ఏమో... ఓనమాలు తెలియక పోయినా అన్ని నాకే తెలుసు అన్న మదంతో కన్ను మిన్ను కానక ప్రవర్తించేది కొందరు... పుణ్యకార్యాలు చేసేస్తున్నాము మనకంతా పుణ్యమే, ఎన్ని పాపాలు చేసినా కొట్టుకుపోతాయి అనుకుంటూ మరికొందరు... ఆలుబిడ్డలు అలో లక్షణా అని ఏడ్చినా పర్వాలేదు. ఊరిలో వాళ్ళు నాకు విగ్రహం కట్టి దండ వేస్తే చాలు అనుకునే వారు మరికొందరు. గతించిన రోజులు మరచి అన్నం పెట్టిన చేతిని కాటేసిన విషపు పురుగులు.

మా పెదనాన్న గారు చెప్పినట్టు కష్టం తెలియక పోతే సుఖం విలువ తెలియదని భగవంతుడు ఇవన్నీ మనకు ఇచ్చాడని అనుకోవాలి. నిజమే...కాని బతికినంత కాలం జీవితాన్ని కాలరాయాలి అని చూసే నటనాగ్రేసరులను ఏం చేయాలి...? ఇలా ఎన్నో రకాల జీవితాలను చూసిన తరువాత వీటికి కారణమైన భగవంతుడినే నిందిస్తున్నాను. దేవుడైతే మనని ఏమి అనడు కదా! తప్పు చేసిన వాడిని అన్నాం అనుకోండి... వాడు ఊరుకోడు కదా! మరి మన కోపం చల్లారాలి అంటే మరో దారి లేదు... తప్పదు ఆ శిక్ష దేవుడికే...!!

# ఎందరివో జీవిత చరిత్రలు...

ఏమిటో కొన్ని జీవితాలు ఎప్పటికి మారవేమో...మనసు గతి ఇంతే...మనిషి బ్రతుకింతే...మనసున్న మనిషికీ సుఖము లేదంతే...అని సరిపెట్టేసుకుంటూ బతి కేయాలేమో ఈ సమాజంలో

ఏ రోజుకారోజు హమ్మయ్య ఇవ్వాల్టికి ఏ గొడవా లేకుండా గడిచింది అనుకుంటూ బతికేస్తున్న ఓమధ్య తరగతి జీవితాన్ని... ఇంట్లో ఏ బాధ్యతలు పట్టించుకోని ప్రపంచానికి అతి మంచివాడైన ఇంటి యజమాని... కష్టం వస్తే వెంటనే గొడవ పెట్టేసుకుని నేనీ బాధ్యతలు మోయలేనంటూ తప్పుకు తిరిగే అతి మంచివాడు... అందరి అవసరాలు కనుక్కుంటూ, అయినవారిని కానివారిగా మార్చుకుంటూ, ప్రపంచంలో నీతులన్నీ "వినేవారుంటే చెప్పే వారికి లోకువన్నట్టు" వల్లెవేస్తూ తను మాత్రం వాటికి దూరంగా ఉండే పక్కా అవకాశవాది. ఏది ఎలా ఉన్నా ఇంటి అవసరాలు, బాధ్యతలు, బంధాలు కష్టమైనా ఇష్టంగా భరించేది ఇల్లాలే మరి ఈ సగటు జీవితాల్లో...

మగాడు/ మొగుడు వాడి ఇష్టానికి వాడు ఎక్కడికి తిరిగినా, సంసారాన్ని పట్టించు కొనక పోయినా వాడిలా పిల్లలని వదిలేయలేనిది తల్లి ఒక్కటే...శరీరం సహకరించక పోయినా, మనసు చస్తూ బతుకుతున్నా బతుకు పోరాటాన్ని సాగిస్తున్న ఎన్నో మధ్య తరగతి జీవితాలు మన కళ్ళముందే కనిపిస్తున్నా కనీసం మాట సాయం కూడా చేయలేని వాస్తవ జీవితాలు మనవి..

అందలాలు ఎక్కాలనుకోలేదు... అసాధారణంగా జీవించాలని ఆశ పడనూ లేదు.. అతి సామాన్యంగా బతకాలన్న చిన్న కోరిక. కాని అదే ఈనాడు అందని ఆకాశమైంది ఓ జీవితానికి. అణిగి మణిగి బతుకునీడుస్తున్న ఆడదానికి కోపం వస్తే ఎలా ఉంటుందో చూడాలని ఎప్పటినుంచో కోరిక...మొన్న ఒకరోజు హైదరాబాద్ నుంచి బస్‌లో వస్తుంటే నా పక్కన ఒక అమ్మాయి కూర్చుంది. ఏంటో కాస్త దిగులుగా అనిపించింది. ఆ అమ్మాయి పక్కన వాళ్ళ అన్నయ్య అనుకుంటా బస్ ఎక్కించడానికి వచ్చాడు. నా సీటులో కూర్చుంటే అది నాది పక్కన కూర్చో అని చెప్పాను...చదువుకోలేదు అనుకుంటా ఇక్కడే కూర్చోమన్నాడు అంటే...చెప్పాను అది నాది...పక్కన కూర్చో అని...నా పక్కనే కూర్చుంది...ఎందుకో కిందికి వెళ్ళి మళ్ళీ వచ్చింది...ఆ లోపల తన డబ్బులు 50 రూపాయలు నా పక్కనే పడ్డాయి నేను కూడా చూడలేదు. ఎవరో నాకు చెప్తే చూసి

# నిన్నటి పోస్ట్‌కి ముక్తాయింపు...

నిన్న నేను రాసిన ఒక చిన్న అనుమానం పోస్ట్‌కి అందిన స్పందనలకు హృదయ పూర్వక ధన్యవాదాలు. చాలామంది నేను మహర్షులను, దేవుళ్ళను ఏదో అన్నానని అనుకున్నారు. అక్కడ నా ఉద్దేశ్యం ఎంతో గొప్ప తపస్సంపన్నులు, అన్ని తెలిసిన దైవాలు కూడా అరిషడ్వర్గాలకు ఎక్కడో ఒకచోట లొంగిపోయారు అని. అది లోక కల్యాణానికి కావచ్చు లేదా మరే ఇతర కారణానికైనా కావచ్చు. అది చెప్తూ మనలో చాలామంది చేసే పని గురించి చెప్పాను. నీతులు చెప్పడానికే కాని పాటించడానికి కాదని... మనలో ఎంతమందికి తప్పు చేసినా దాన్ని ఒప్పుకునే ధైర్యం ఉంది...? కోపతాపాలు వారికే తప్పనప్పుడు వారి చేతిలో ఊపిరి పోసుకున్న మనమెంత అని అన్నాను. కొంతమంది చెప్పారు తమ స్పందనలో ఎదుటివారి అహాన్ని, అజ్ఞానాన్ని పోగొట్టడానికి అని... దానికి ఈ కోపతాపాలకు లొంగనవసరం లేదు కదా... ఏదైనా మాటను ఎదుటివారికి చెప్పేముందు దాన్ని ఆచరించే అతి కొద్దిమందిలో వివేకా నందుడు, మహాత్మాగాంధి గారు చెప్పుకోదగ్గ మహానుభావులు....

అసలు విషయం ఏంటంటే...చాలామంది విపరీతంగా పూజలు చేస్తూ వారి స్వార్ధం కోసం దేనికైనా వెనుకాడరు. అలానే నీతులు చెప్పే పెద్ద మనుష్యులు.. ఇలాంటి వారిని చూసి చూసి కాస్త కాస్త ఏమిటి బోలెడు కోపం వచ్చి, నిన్న ఆ పోస్ట్ రాశాను. అంతే కాని దైవాన్ని మహర్షులను తప్పు పట్టడానికి కాదు...ఏదో చిన్న అనుమానం వారు కూడా ఇలా కోపాన్ని ఎందుకు తట్టుకోలేకపోయారు... వారికి నిగ్రహ శక్తి ఉంటుంది కదా అని...

నేను చిన్న తనం నుంచి అన్ని రకాల పుస్తకాలు చదివాను.. కాకపోతే ఎక్కువగా వాస్తవానికి అన్వయిస్తూ చూస్తాను. నా చుట్టూ ఉన్న పరిస్థితులకు బేరీజు వేస్తూ ఇలా అప్పుడప్పుడు నా అనుమానాలను బయటికి చెప్తూ కాస్త నా అజ్ఞానాన్ని తొలగించు కోవడానికి ప్రయత్నిస్తూ ఉంటాను. అంతే కాని ఎవరి నమ్మకాలను ప్రశ్నించడానికి కాదు. మన చుట్టూ అందరు ఉన్నా మనకు నచ్చినట్టుగానే మనం ఉంటాం. మంచి చెడు అందరిలో ఉంటాయి...సాధ్యమైనంత వరకు ఎదుటివారికి సాయం చేయక పోయినా పర్వాలేదు కాని హాని మాత్రం చేయకూడదనే మనస్తత్వం నాది... తప్పుని చూస్తూ మనకెందుకులే అని ఊరుకోలేను...దయచేసి ఎవరు అన్యదా భావించకండి. ఈ పోస్టని... ఎవరి మనసునైనా నొప్పిస్తే క్షంతవ్యురాలిని...

# గొప్ప గుణం...

నేస్తం...

పొరపాటు మానవ సహజం అని సరిపెట్టేసుకుంటూ ఉంటాం. కాని కొన్ని పొరపాట్లు మనం సరిపెట్టుకున్నా అవి సరిపుచ్చుకోకుండా మన జీవితాన్ని చిన్నా భిన్నం చేసేస్తాయి. తప్పు దిద్దుకునే సమయాన్ని ఇవ్వకుండానే ఒక్కోసారి చిన్న తప్పే కదా అనుకుంటాం కాని దానికి మనం చెల్లించాల్సిన మూల్యం చాలా భారీగానే ఉంటుంది. "కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ ఓడిపోలేదు" అని అన్నా అది నిజం ఎలా అవుతుంది? ఏది ఎక్కడ ఉండాలో అక్కడే ఉండాలి. స్థానం మారితే ఓడినట్లే అని చెప్పకనే చెప్పినట్లు చెప్పిన దేవదాసు కథ మనకు చిరపరిచితమే కదా! కూరలో ఉప్పో కారమో మర్చిపోతే మళ్ళీ వేసుకుంటాం అది చిన్న తప్పు కనుక. అదే జీవితానికి సంబంధించి ఒక నిర్ణయాన్ని తప్పుగా తీసుకుంటే దానికి మనతోపాటు మనవాళ్ళు కూడా బలి కాక తప్పదు. దానికి కూడా మనం మన ఖర్మ అని సరిపెట్టేసుకుంటూ దైవాన్ని దోషిగా నిలబెట్టేస్తాం. మనం తప్పుకుంటూ మన చాతకానితనాన్ని కప్పెట్టు కుంటూ విధి రాతను మార్చలేం అని. కాని మన నోరు ఉందేదాన్ని అదుపులో ఉంచు కుంటే చాలా తప్పులకు కారణం కాకుండా ఉండొచ్చు. ఎదుటివారి మీద అధికారం చెలాయించడానికి బంధాలు పెంచుకుంటాం. బాధ్యతలు పంచుకోకుండా మనకి ఎందుకో మరి అంత ఇష్టం. ఒకరి మీద పెత్తనం చెలాయించాలి అంటే అదే పెత్తనం మన మీద చెలాయిస్తే భరించలేం. ఎందుకో మరి ఈ తేడా! ఒక్కోసారి ఎదుటివారి తప్పులు భరించడం కూడా తప్పే అవుతుంది. సహనానికి ఓ హద్దుంటుంది అన్నట్టుగా తప్పుని చెప్పక పోవడం మన తప్పే అవుతుంది. తప్పు చేసినా ధైర్యంగా ఒప్పుకునే వారు ఎంతమంది ఉన్నారు ఈ రోజుల్లో. పొరపాటుని ఒప్పుకునే మంచి లక్షణం చాలా కొద్దిమందికే ఉంటుంది. అది చాలా గొప్పగుణం. ఆ గుణానికి నా వందనాలు. నీకున్న ఆ మంచి లక్షణమే నీలో నాకు నచ్చింది. తప్పుని చెప్పి నాతో తిట్లు తినే నీ చెలిమి నాకు ఎప్పుడు అత్యంత ప్రియమైనదే నేస్తం. మంచో చెడో చేసినది చెప్పే నీ కల్మషమెరుగని ఆ స్నేహాన్ని దూరం చేసిన దైవం మీద కాస్త కోపం కూడానూ. నువ్వు దగ్గరగా లేక పోయినా నా భావాలు పంచుకుంటూనే ఉంటూ దైవాన్ని సవాలు చేస్తున్నా మన స్నేహాన్ని ఏమి చేయలేని ఆ దూరానికి వీడ్కోలు చెప్తూ.... మరి ఇప్పటికి ఉండనా...

# రెప్పపాటు ఈ జీవితానికి...

నేస్తం...

ఎన్నో అనుకుంటాం... దేనికోసమో తెగ తాపత్రయ పడిపోతూ నిరంతరం ఏదో ఒకటి చేస్తూనే లేదా ఆలోచిస్తూనే ఉంటాం. రెప్పపాటు ఈ జీవితానికి ఎన్నెన్ని కోరికలో. మనం అనుకుంటూ ఉంటాం మనం లేని మరుక్షణం ఈ ప్రపంచం ఏమైపోతుందా అని. కాని మనకి తెలుసు... ఏమి కాదు. అన్ని పనులు మామూలుగానే మనం లేక పోయినా జరిగిపోతూనే ఉంటాయి. ఈ రోజు పోతే రేపు రెండు అని మనకే తెలియదు. మనం ఒక్కరం లేనంత మాత్రాన ఈ ప్రపంచం ఏమైనా తలక్రిందులు అయిపోతుందా? మనం చాటుగా ఉండి మన కోసం ఎవరైనా ఆలోచిస్తారా లేదా అని అనుకున్నా మన గురించి ఓ క్షణం ఆలోచించే తీరిక ఎవరికీ ఉండదు. మహాత్ముడినే మరచి పోయాం... ఇక మాములు మనుష్యులం మనమెక్కడ. నాలుగు రోజులు కనిపించనంత మాత్రాన నాలుగుసార్లు అడుగుతారు. తరువాత మర్చిపోతారు. అంతే కాని మన కోసమే ఆలో చించరు. అలా అనుకుంటే అది మన పొరపాటే. ఎంతో దగ్గర బాంధవ్యాలనే మరచి పోతున్న రోజులు... క్షణాల సహవాసాన్ని రోజుల తరబడి తల్చుకునే తీరిక ఇంకెక్కడ! అభిమానం అనేది మనసు పొరల నుంచి రావాలి. అంతేకాని పైకి తెచ్చి పెట్టుకుని అంత ప్రేమ ఇంత ప్రేమ అని నాలుగు రోజులు మాట్లాడితే సరిపోతుందా! అవతలి వారికి అది అలవాటు కావచ్చు కాని నమ్మినబంధం ఎంతగా బాధపడుతుందో ఎందరికి తెలుసు నేస్తం! బాంధవ్యాలను కూడా మన అవసరాలకు బలి చేసేస్తూ నటించేసే ఈ రోజులు ఎంత బావున్నాయి కదూ! మన స్నేహం ఎన్నాళ్ళయినా చెక్కు చెదరక ఇప్పటికీ అప్పటి స్నేహంలానే హాయిగా ఉంది. అన్నీ పంచుకుంటూ, ఇంత అదృష్టాన్ని నాకందించిన నీ స్నేహానికి కృతజ్ఞతలు ఎప్పటికీ... ఎన్ని జన్మలకయినా కావాలనిపించే ఈ నేస్తాన్ని నాకందించిన దైవానికి వందనాలు...

ఇప్పటికి ఉండనా మరి...

# నీ మౌనం నాతో మాట్లాడదనుకున్నావా?

ఏదో తెలియని బంధానికి...

చెప్పొద్దూ నాకు కోపంగానే ఉంది. నీ కోసం దాచిన కానుకను వేరేవాళ్ళకు ఇవ్వడానికి మనసు రాక...ఏం చేయాలో తెలియక అలానే దాచేశాను ఎవ్వరికి ఇవ్వకుండా. నీకు తెలిసినా అప్పుడు ఆ బహుమానాన్ని ఇవ్వమనడానికి బోలెడు బిడియం, దానికి తోడు భయం కూడాను. కోపంగా చూడకు నిజం చెప్పేస్తున్నా... పక్కనే ఉంటూ నక్కి నక్కి చూస్తావు కాని ఎప్పుడో ఓ మాట అదీ నేను పలకరిస్తే... చూశావా! ఎన్ని మాటల కబుర్లు మిగిలిపోయాయో మన మధ్యన. నా మాటలు వినిపించగానే నీ చూపులు ఆటే చూస్తుంటాయి దొంగలా. నువ్వెప్పుడో దొరికిపోయావు నేస్తం. మాటల్లో చెప్పని మనసు కనిపించింది నీ కన్నుల్లో... అవి చెప్పిన ఊసుల్లో... ఏ దూరతీరాల్లో ఉన్నా... చెరగని జ్ఞాపకాలుగా... చెప్పలేని సాక్ష్యాలుగా రాసిన కథల కావ్యాలు. మరపులేని మధుర సంతకాలుగా నిలిచినా...ఏనాటికి కలవని బంధం ఇది. మనసులో శిలాక్షరాలుగా నిలిచిపోయిన చెలిమి ఇది. అయినా దీనికి ఏ పేరు పెడితే సరిపోతుందంటావు...!! మాటాడక మౌనాన్ని తోడుగా చేసుకుంటే నీ మౌనం నాతో మాట్లాడదనుకున్నావా... నే మాట్లాడినా నీకర్థం కాని భావాలు నువ్వు చెప్పక పోయినా నాకెలా తెలిసిపోతాయో మరి. అవునూ మన ఇద్దరికే తెలిసిన ఈ సంగతి బావుంది కదూ.. నువ్వెప్పుడు నన్ను పలకరిస్తూనే ఉంటావు జ్ఞాపకాలలో. ఎందరున్నా ఎవరు లేని ఏకాంతాన్ని ఎందుకు ఇంతగా ఇష్టపడతానో ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. నీ తలపుల పరిమళాలతో నిండిన నా ఏకాంతంలో ఉన్నది నేను, నువ్వు. అందుకే ఇంత బావుంది... చెప్పకనే చెప్పినా... చెప్పక పోయినా చేరువగా చెంతనున్న నీ సాన్నిహిత్యం సేదదీరుస్తూనే ఉంటుంది ఎప్పుడు. జ్ఞాపకాన్ని గతంలోనికి తొంగి చూడమంటే ఎప్పుడు నిన్నే చూపిస్తుంది. ప్రతి వేకువపొద్దులో నీ రూపాన్నే చూపిస్తుంది. తడబడే అడుగుల్లో తీపి జ్ఞాపకంగా మిగిలిన ఈ చెలిమి ఇలానే ఉండనీ నేస్తం...!!

నీ అనుబంధం...

# నీ జ్ఞాపకాల గుర్తులను దాచుకుని...

ఏమోయ్,

అన్నిట్లోనూ నాకన్నా నువ్వే ముందు ఉండాలని ఎప్పుడు అనుకుంటూ ఆఖరికి ఇప్పుడు కూడా నువ్వే ముందు ఉన్నావు. నీకు తెలియకుండానే ఇక్కడా నువ్వే గెలిచావు. చదువులో సరే... ఆటల్లో మనిద్దరం ఒక జట్టు గెలిచినా ఓడినా... అన్ని ఆలోచనలు పంచుకున్న మన స్నేహం చూసి దేవుడు కూడా అసూయ పడి నిన్ను గెలిపించి నన్ను ఓడించానని సంబరపడి పోతున్నాడు చూడు. పాపం దేవుడికి తెలియదు కదా మన స్నేహం ముందు తనే ఓడిపోయానని తెలుసుకోలేక పోయాడు. జ్ఞాపకాలు సజీవమని, మనం ఉన్నా లేకపోయినా ఎప్పటికి మనతోనే ఉంటాయని వాటిలో జీవం ఉట్టిపడు తుందని... ఏరుకుంటున్న కొద్ది దొరుకుతూనే ఉండే సముద్రపు ఆల్చిప్పల్లా ముత్యాలు రాసులుగా వాటిలో పోసుకుని దాచుకున్నామని తెలియక అలా అనుకున్నాడు విలయ కారుడు. విలయంలో వినోదాన్ని అందించేది స్నేహమని దానిలోని మాధుర్యాన్ని చవి చూసిన మనకు దాని తీపిదనం తెలుసు కదా. ఎప్పటికి మరచిపోలేని ఆ తియ్యదనం ముందు లయకారుడైనా తలను వంచాల్సిందే. చెప్పా పెట్టకుండా నువ్వు వెళ్ళిపోయినా లేవని ఒప్పుకోలేని నిజాన్ని నీ గెలుపుగా అనుకుని ఇక్కడా నువ్వే ముందు ఉన్నావని సంతోషించాలో లేక ఆర్తిగా ఊసులాడే ఓ జాబిలమ్మా ఊసులే లేక మూగబోయా వేమమ్మా అంటూ పలకరించే పిలుపు దూరమైందని బాధ పడాలో తెలియక సందిగ్ధంలో ఉండిపోయాను. నీ జ్ఞాపకాల గుర్తులను దాచుకుని లేని నువ్వు మాకోసం మాతోనే ఉన్నావని తలుస్తూ....!!

ఎప్పటికి నీ ప్రియ నేస్తం.

# ఇదేనా పల్లెల అభివృద్ధి, పురోగతి...

నేస్తం,

నువ్వెలా ఉన్నావని అడగబోవడం లేదు కాని నా మనసేం ఆలోచిస్తోందో నీకు చెప్పాలని ఈ లేఖ. అనగనగా ఓ చిన్నది పెద్దది కాని పాడి పంటలతో కళ కళలాడే పచ్చని పల్లెసీమ ఒకప్పుడు. చదువు గురించి పెద్దగా తెలియని రోజుల్లోనే ఆ ఊరిలో నూటికి 95 మంది విద్యావంతులు అదీ గొప్ప చదువులు చదువుకున్న వారు. ఓ ఏభై ఏళ్ళ నాడే అమెరికా వెళ్ళిన వాళ్ళు కొందరు, వైద్య వృత్తి చేపట్టి ఇప్పటికి తమ ఊరికి సేవలు అందిస్తున్న మంచి మనసున్న వారు మరికొందరు. ఎక్కువమంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయవృత్తిలో స్థిరపడి చక్కని సేవలు అందిస్తున్నారు... ఏ చిన్న తప్పు జరిగినా ఊరిపెద్దలు రామాలయం వద్ద తప్పొప్పుల విచారణ చేసి తప్పుకి శిక్షవేసేవారు. ఏది జరిగినా ఊరి లోపలే ఉండేది...వర్గాలు వేరుగా ఉన్నా అవసరానికి అందరూ ఒకటిగా నిలబడేవారు. అప్పట్లో మా ఊరు అంటే చాలా గర్వంగా ఉండేది మా అందరికి. ఇది మా చిన్నప్పటి మా ఊరు. ఇక మా తరం మా తరువాతి తరం విషయానికి వచ్చే సరికి ఊరిలో సగం ఇళ్ళు ఖాళీ. పోనీ ఉన్న వారు బావున్నారా అంటే చదువుల కోసం వలసలు వెళ్ళిన వారు వెళ్ళగా మిగిలి ఉన్న వారిలో నైతిక విలువలు తగ్గిపోయాయి. హంగులు ఆర్భాటాలు, అహంకారాలు పెరిగి పోయాయి. ఎవరికి వారికి నా పెత్తనం ఉండాలంటే నాది ఉండాలి అన్న పట్టింపు... చదువు విలువ తెలియని నిశానీల చేతుల్లో పడి...తాగుడు, జూదం, పతనమైన జీవితపు విలువలు ఈరోజు ఆ ఊరిలో నిత్య కల్యాణం పచ్చ తోరణంగా వెలుగొందుతున్నాయి... ఇంట్లో పెళ్ళాం మాట వదిలేయండి కనీసం పిల్లల పుట్టినరోజులు గుర్తుండవు కాని ఊరిలో వెధవల పుట్టినరోజులకి పుట్టినరోజు కేకులు, బిరియాని పార్టీలు, ఒక్కోడేమో సంవత్సరానికి రెండు మూడు పుట్టినరోజులు చేసుకుంటూ...మూడు బిరియానీలు ఆరు మందు సీసాలుగా ఉంది ఇప్పుడు. ఇదేనా పల్లెల అభివృద్ధి, పురోగతి. మా ఊరు ఒకప్పుడు చదువులకు పుట్టినిల్లు అని గర్వంగా చెప్పుకున్న మేము ఈ రోజు అదే ఊరు కూడు గుడ్డా ఇవ్వని పనికిమాలిన రాజకీయాలకు అడ్డాగా, ఎయిడ్స్ రోగులకు చిరునామాగా మారిందని చెప్పుకోవడానికి సిగ్గు పడుతున్నాం. చదువు విలువ తెలియని రోజుల్లోనే సరస్వతి కొలువున్న మా ఊరు ఈ రోజు ఇలా మారడానికి కారణం ఏమిటో...!!

# మళ్ళీ మళ్ళీ రాని...

చూశారా అప్పుడే ఎర్ర బస్ ఎక్కి ఓనమాలు రాని భాషతో కుస్తీలు పట్టి రాని ఆంగ్లాన్ని చదవడం రాయడం మొదలు పెట్టి పాతిక ఏళ్ళు అయ్యాయని మా సన్నిహిత మిత్రులు చాలా రోజుల తరువాత కాదు, కొన్ని సంవత్సరాల తరువాత అందరూ మాట్లాడితే భలే సంతోషం వేసింది. అర్థం కాలేదా...అదేనండి అప్పటివరకు తెలుగులో చదివి కన్నడ దేశంలో ఇంగ్లీష్‌లో ఇంజనీరింగ్ ప్రస్థానం మొదలు పెట్టి పాతిక వసంతాలు (1989-1990) అయ్యింది....ఏమి తెలియని నాకు ఎన్నో జీవితపాఠాలు నేర్పిన ఈ 25 ఏళ్ళ జీవితంలో ఆ రోజులు ఎప్పటికి మరపురావు...నన్ను బాగా చూసుకున్నా అలానే ఏడిపించినా సరదాకే లెండి...ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు...ఈ పల్లెటూరి అమ్మాయి ఎయిర్‌బస్ ఎక్కి అమెరికా వెళ్ళడానికి అక్కడ అమెరికాలో కూడా ఎంతో బాగా అభిమానంగా పలకరించి ఆప్యాయతను పంచిన...కొన్ని చేదు అనుభవాలు మిగిల్చిన ప్రతి ఒక్కరికి నమస్సులు...మొత్తానికి జీవితాన్ని మొత్తంగా చూసిన ఈ 25 ఏళ్ళ కాలంలో ఆ ఇంజనీరింగ్ నాలుగు ఏళ్ళు నా ప్రతి సంతోషానికి ఆనవాళ్ళే. సివిల్ ప్రాక్టికల్స్‌లో జామకాయలు కొనుక్కుని సర్‌తో తిట్లు తిన్నా...ఎలక్ట్రికల్ లాబ్‌లో మెయిన్ వేయమంటే పక్కనే ఉండి కూడా వేయకుండా....తరువాత పక్కనే ఉన్నావుగా ఎందుకు వేయలేదు అంటే మా అమ్మకు నేను ఒక్కదాన్నే అని చెప్తే కాసేపటికి కాని వాళ్లకు అర్థం కాలేదు. కార్పెంటరి ఫిట్టింగ్ లాబ్‌లో అష్టకష్టాలు...మొదటి పరీక్ష రోజు నేను మూడు గంటలు ఇంగ్లీష్‌లో రాయగలనా అని అనుకున్న క్షణాలు....రెండో సంవత్సరంలో మొదట్లోనే సార్లకు నా ప్రమేయం లేకుండా తెప్పించిన కోపాలు.. చెప్పిన క్షమాపణలు తరువాత వాళ్ళే మంచి ఆత్మీయులు అనుకోండి వేరే సంగతి. ఇక లాబ్‌లలో ఏది ముట్టుకోకుండా చక్కగా రీడింగ్స్ వేసుకుని ముందుగా పెట్టించుకున్న సంతకాలు...కన్నడ వాళ్ళు కూడా ఎంతో బాగా మాట్లాడేవాళ్ళు...అదేంటో కాని ఎప్పుడు లాబ్‌లలో ఒక్కదాన్నే అమ్మాయిని ఉండేదాన్ని మిగిలిన అందరు అబ్బాయిలే... రేకులషెడ్ మా క్లాసు రూములు. కనీసం అప్పటిలో ఫాన్‌లు కూడా ఉండేవి కాదు. వాటి కోసం చేసిన బంద్...ఇక మూడో సంవత్సరంలో సరిగా రాని సర్‌లు, వచ్చినా చెప్పని వారు...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sadi+Cheyani+Amudritakshara lu**

* * *